ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ  వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది : 01.05.2024 సమయం : 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. రాజ్యాంగ పవిత్రతను కాపాడేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్రమోది పునరుద్ఘాటించారు.
2. పశ్చిమబెంగాల్, ఝార్ఖండ్, ఒడిషా, బీహార్ లలో రేపటి వరకు వేడి నుంచి అతి వేడి పరిస్థితులు కొనసాగుతాయని భారత వాతావరణ విభాగం తెలియజేసింది.
3. ఈరోజు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం – మేడే ను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకున్నారు.
4. ఐపీఎల్ పోటీలో భాగంగా ఈరోజు రాత్రి చెన్నై చిదంబరం స్టేడియంలో జరిగే మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు, పంజాబ్ కింగ్స్ జట్టుతో తలపడుతుంది.

**GUJRAT-PM RALLY**

రాజ్యాంగ పవిత్రతను కాపాడేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్రమోది పునరుద్ఘాటించారు. గుజరాత్ - బనస్కాంతాలోని దీసాలో ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ మోది... తన నాయకత్వంలో రాజ్యాంగంలో ఎస్.సి, ఎస్.టి, బి.సి వర్గాలకు కేటాయించిన రిజర్వేషన్ హక్కులను కాపాడతానని భరోసా ఇచ్చారు. అభివృద్ధి చెందిన భారతదేశం విజన్ గురించి మాట్లాడుతూ... మరోసారి తాము అధికారంలోకి వస్తే దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశంలో మూడవ ర్యాంకుకు తీసుకెళతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు, ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని మోది విమర్శించారు. వికసిత్ గుజరాత్ ద్వారా వికసిత్ భారత్ కు తాము కట్టుబడి ఉన్నామని నొక్కి చెప్పారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక అభివృద్ధి పథకాల ద్వారా బాగా వెనుకబడిన బనస్కాంత వంటి ప్రాంతాలు అభివృద్ధిలోకి వచ్చాయని నరేంద్రమోది చెప్పారు.

NSD

**AMIT SHAH-CHHATTISGARH CAMPAIGN**

బిజెపి సీనియర్ నేత, హోంమంత్రి అమిత్ షా ఈరోజు ఛత్తీస్ ఘడ్ లోని కోర్బా లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని కట్ ఘోర పట్టణంలో ఒక బహిరంగ సభలో మాట్లాడారు. కేంద్రంలో నరేంద్రమోది నాయకత్వంలో మూడవసారి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వచ్చే రెండేళ్లలో ఛత్తీస్ ఘడ్ నుంచి మావోయిస్టు సమస్యను రూపుమాపుతామని చెప్పారు. గడిచిన ఐదేళ్లుగా ఈ రాష్ట్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం మావోయిజాన్ని పెంచి పోషించిందని ఆరోపించారు. అయితే గత నాలుగు నెలలుగా రాష్ట్రంలో విష్ణు దేవ్ సాయి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎన్ కౌంటర్లలో 95 మంది మావోయిస్టులను ఏరివేసినట్టు, మరో 350 మంది మావోయిస్టులను అరెస్టు చేసినట్టు తెలిపారు. వీరే కాకుండా అనేకమంది మావోయిస్టులు

లొంగిపోయారని అమిత్ షా చెప్పారు. కాంగ్రెస్ ఎప్పుడూ కూడా ఓటు బ్యాంకు రాజకీయాలకే పాల్పడిందని అన్నారు. బిజెపి – ఎస్.సి, ఎస్.టి., ఓబిసి రిజర్వేషన్లకు మద్దతిస్తోందని, ఈ రిజర్వేషన్లను ఎవరు రద్దు చేయడానికి ప్రయత్నించినా బిజెపి అడ్డుకుంటుందని చెప్పారు.

NSD

**UP POLL-CAMPAIGNS**

ఉత్తర ప్రదేశ్ లో వేర్వేరు రాజకీయ పార్టీలకు చెందిన సీనియర్ నేతలు, తమ పార్టీ అభ్యర్థుల కోసం ఈరోజు ప్రచారం చేశారు. Aonla, ఫతేపూర్ సిక్రీ నియోజకవర్గాల్లో, ఈ మధ్యాహ్నం నిర్వహించిన ర్యాలీలో, కేంద్ర ప్రభుత్వం సాధించిన ఘనతల గురించి సీనియర్ బిజెపి నాయకుడు రాజ్ నాథ్ సింగ్ తెలియజేశారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, ఈటావా జిల్లాలోని జశ్వంత్ నగర్ లోని సమావేశంలో మాట్లాడుతూ... బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుందని విమర్శించారు. అలాగే మైన్ పూరిలో ఒక ర్యాలీలో కూడా పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ శుక్లా, ఈరోజు లక్నోలో ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ... కోవిడ్-19 టీకా సైడ్ ఎఫెక్ట్స్ వల్ల జరిగిన ఎన్నో మరణాలకు బిజెపియే కారణమని ఆరోపించారు.

NSD

**LOK POLLS- THIRD PHASE**

ఈనెల 7వ తేదీన 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 93 స్థానాల్లో 3వ విడత లోక్ సభ ఎన్నికలు జరుగుతాయి. వాస్తవానికి 94 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగవలసి ఉండగా మధ్యప్రదేశ్ లోని బేతుల్ లోక్ సభ స్థానం పోలింగ్ ను రెండో విడత పోలింగ్ నుంచి ఈ విడతకు వాయిదా వేయగా.. మొత్తం స్థానాల సంఖ్య 94 అయ్యాయి. కానీ.. 3వ విడతలో పోలింగ్ జరగవలసిన గుజరాత్ లోని సూరత్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నిక

కావడంతో స్థానాల సంఖ్య మళ్లీ 93కు మారాయి. ఈ మూడవ విడతలో గుజరాత్ లో 25 స్థానాల్లో, కర్నాటకలో 14 మహారాష్ట్రలో 11, ఉత్తరప్రదేశ్ లో 10 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరుగుతాయి. కాగా.. మధ్యప్రదేశ్ లో 9 అసెంబ్లీ స్థానాలు, ఛత్తీస్ గఢ్ లో 7, బీహార్ లో 5, అస్సాం, పశ్చిమ బెంగాల్ లో 4 చొప్పున, గోవా, దాద్రా, నగర్ హవేలి, డామన్ డయ్యు లో 2 చొప్పున అసెంబ్లీ స్థానంలో కూడా ఎన్నికలు జరుగుతాయి. ఈ విడత ఎన్నికలతో మొత్తం ఈశాన్య రాష్ట్రాలు, 4 కేంద్ర పాలిత ప్రాంతాలతో పాటు 16 రాష్ట్రాల్లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ పూర్తవుతుంది.

NSD

**IMD-HEAT WAVE**

పశ్చిమబెంగాల్, ఝార్ఖండ్, ఒడిషా, బీహార్ లలో రేపటి వరకు వేడి నుంచి అతి వేడి పరిస్థితులు కొనసాగుతాయని భారత వాతావరణ విభాగం తెలియజేసింది. రానున్న శుక్రవారం వరకు దక్షిణ ద్వీపకల్పంలో ఇవే పరిస్థితులు కొనసాగుతాయని ఆ శాఖ పేర్కొంది. రానున్న ఐదు రోజుల్లో మహారాష్ట్ర, రాయలసీమ, గుజరాత్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, దేశం మధ్య ప్రాంతంలో వేడి పరిస్థితులు కొనసాగుతాయని ఐఎమ్.డి తెలిపింది. వచ్చే ఐదు రోజుల్లో కోస్తా కర్ణాటక, కేరళలో వేడి, ఉక్క వాతావరణం నెలకొంటుందని ఐ.ఎమ్.డి. తెలిపింది. పశ్చిమబెంగాల్, తూర్పు ఝార్ఖండ్, ఉత్తర ఒడిషా, రాయలసీమల్లో వచ్చే శుక్రవారం వరకు 44 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ అత్యధిక ఉష్ణోగ్రతలు నెలకొంటాయని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

MAY DAY

ఈరోజు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం – మేడే ను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక, సామాజిక హక్కులు సాధించడంలో కార్మికులు చేసిన త్యాగాలకు నివాళిగా ఈ దినోత్సవం జరుపుకుంటారు. ఈ సందర్భంగా కవాతులు, వేడుకలతో పాటు, పలు కార్యక్రమాలు నిర్వహించారు. మేడే సందర్భంగా తెలంగాణాలో పలు కార్యక్రమాలు, సమావేశాలు, ర్యాలీలు జరిగాయి.

NSD

DG-AKASHWANI

ఆకాశవాణి వార్తా విభాగం డైరెక్టర్ జనరల్ గా సీనియర్ ఐ.ఐ.ఎస్ అధికారిణి మౌషిమి చక్రవర్తి బాధ్యతలు స్వీకరించారు. 1991 బ్యాచ్ ఐ.ఐ.ఎస్ అధికారి అయిన చ్రకవర్తి, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖలోని వివిధ మీడియా సంస్థల్లో విస్తృత అనుభవం గడించారు. 30 ఏళ్ల తన ఉద్యోగ జీవితంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ లోనూ బాధ్యతలు నిర్వర్తించారు. కేబినెట్ మంత్రి పి.ఎస్ గా కూడా పని చేశారు. ప్రిన్సిపల్ డిజి వసుధా గుప్తా నిన్న పదవి విరమణ చేయడంతో, మౌషిమి చక్రవర్తి ఆకాశవాణి వార్తావిభాగం డిజిగా బాధ్యతలు చేపట్టారు.

NSD

VICE CHIEF

వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ ఈరోజు నావికా దళ సిబ్బంది వైజ్ చీఫ్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత న్యూఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం వద్ద, దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులకు శ్రద్ధాంజలి ఘటించారు. కృష్ణ స్వామినాథన్ 1987, జులైలో భారత నావికాదళంలో చేరారు. ఆయన కమ్యూనికేషన్ లో, ఎలక్ట్రానిక్ వార్ ఫేర్ లో నిపుణులు.

NSD

## IPL CRICKET

ఐపీఎల్ పోటీలో భాగంగా ఈరోజు రాత్రి చెన్నై చిదంబరం స్టేడియంలో జరిగే మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు, పంజాబ్ కింగ్స్ ఆడతాయి. ఇదిలా ఉండగా, ప్రస్తుతం పాయింట్ల పట్టికలో చెన్నై సూపర్ కింగ్స్ నాల్గవ స్థానంలో వుండగా, పంజాబ్ కింగ్స్ 8వ స్థానంలో నిలిచింది. రేపు హైదరాబాద్ లోని రాజీవ్ గాంధి అంతర్జాతీయ స్టేడియంలో జరిగే మరొక మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు – రాజస్తాన్ రాయల్స్ జట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

NSD

## JAMMU-SRINAGAR HIGHWAY-REOPEN

జమ్మూ కాశ్మీర్ లోని రాంబన్ జిల్లాలో అధిక వర్షాల కారణంగా అనేక చోట్ల కొండచరియలు విరిగిపడటంతో గత రెండు రోజులుగా మూసివేసిన జమ్మూ – శ్రీనగర్ జాతీయ రహదారి (ఎమ్.హెచ్.44)ని తేలికపాటి వాహనాల కోసం ఈరోజు తిరిగి తెరిచారు. రోడ్డు క్లియరెన్స్, విస్తరణ పనులు ఇంకా కొనసాగుతుండటంతో, భారీ వాహనాలను ఈ రహదారిపై అనుమతించట్లేదని ఆకాశవాణి జమ్మూ విలేకరి తెలియజేశారు.

NSD

## AMIT SHAH-CHHATTISGARH CAMPAIGN

Senior Bharatiya Janata Party leader Amit Shah today addressed a public meeting in Katghora town under Korba Lok Sabha constituency of Chhattisgarh. He said that if the Government is formed at the Centre for the third time under the leadership of Prime Minister Narendra Modi, the Maoist problem will be eliminated from Chhattisgarh in the next two years. He alleged that the previous Congress government in the State promoted Maoism in the last five years. But, in the four months since Chief Minister Vishnudev Sai's government was formed in the State, ninety-five Maoists have been killed in encounters. While three hundred and fifty Maoists have been arrested. Apart from this, many Maoists have surrendered.

Mr. Shah said that the Congress has always played vote-bank politics.  He said that the BJP supports reservation for SCs, STs and OBCs and it will not allow anyone to abolish the SC/ST/OBC quota.